క్లుప్తంగా

ధరిత్రి రక్షణ అందరి బాధ్యత


విద్యార్థులతో ప్రిన్సిపాల్ భిక్షపతి

హుస్నాబాద్: భూమిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షపతి అన్నారు. పట్టణంలో డిగ్రీ కళాశాలలో మంగళవారం ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు నాటడం ద్వారా భూమి, నీరు, గాలి లాంటి సహజ వనరులను సంరక్షించుకోవాన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కుమార స్వామి, అధ్యాపకులు బాలరాజు, అనిల్ కుమార్, ఇందిరా నైనా దేవి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం


యాదగిరిని సన్మానిస్తున్న నాయకులు

నంగునూరు(సిద్దిపేట): అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దళితరత్న అవార్డు పొందిన ఘణపూర్ గ్రామానికి చెందిన బొజ్జ యాదగిరిని మంగళవారం మండల నాయకులు సన్మానించారు. వారు మాట్లాడుతూ దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడైన యాదగిరి ప్రజాసమస్యలపై చేసిన పోరాటాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు అవార్డు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రమేశ్, లక్ష్మారెడ్డి, వీరాగౌడ్, పురేందర్, రామిరెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా భాస్కరశర్మ


భాస్కర్‌శర్మను సన్మానిస్తున్న కార్యదర్శులు

దుబ్బాక: ఎంపీడీఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా స్థానిక ఎంపీడీఓ వేలేటి భాస్కరశర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో భాస్కరశర్మను పంచాయతీ కార్యదర్శిలు, కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి మురళి, రవికుమార్, రవీందర్‌రెడ్డి, వజ్ర, శిరీష, ఈజీఎస్ నాగేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పరిసరాల శుభ్రత పాటించండి


సిబ్బందికి సూచనలిస్తున్న నర్సయ్య

గజ్వేల్‌రూరల్: పరిసరాల పరిశుభ్రత పాటించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని డంపింగ్ యార్డును మంగళవారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం పొడి చెత్తను వేరుగా తీసుకురావాలని, మిగతా రోజుల్లో తడి చెత్తను సేకరించాలని ఆదేశించారు. ఇళ్ల వద్దకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్ల బోధనే లక్ష్యం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

చేర్యాల(సిద్దిపేట): గ్రామీణ ప్రాంతాల్లో ఆంగ్ల బోధనే లక్ష్యంగా ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసిందని మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ భిక్షం అన్నారు. మంగళవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారికి మంచి భవిష్యత్ ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, జ్యోతి, దేవేందర్, హైమావతి, ప్రణీత, ఉమామహేశ్వరి, కొమురయ్య, చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 'ప్రభుత్వ' విద్యార్థుల హవా

ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్, మైనార్టీ కళాశాలలు, మోడల్‌స్కూల్, కేజీబీవీలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. మంగళవారం వెలువడిన ఫలితాలలో మంచి మార్కులు సాధించి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.


కె.ప్రణవి(453)


జి.అనీష్(971)


కె.భార్గవి(972)


మదిహ జబీన్(987)

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల టీఎస్‌ఎంఎస్(తెలంగాణ రాష్ట్ర ఆదర్శ గురుకుల పాఠశాల)లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో జె.సంధ్య(950/1000), బైపీసీలో షహనాజ్ సుల్తానా(965/1000) మార్కులను సాధించగా, మొదటి సంవత్సరంలో ఎంపీసీలో కె.ప్రణవి(453/470), బైపీసీలో ఇ.శ్రీజ (398/440)మార్కులతో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వన్నెస్సా మంగళవారం తెలిపారు. అదేవిధంగా కేజీబీవీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎ.కీర్తన(449/500), సీఈసీలో జి.ప్రవంతి(493/500), ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో ఎస్.సుష్మిత (968/1000) మార్కులను సాధించినట్లు ఆ పాఠశాల ప్రత్యేకాధికారి అనురాధ తెలియజేశారు. అలాగే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, బాలుర హబ్‌లోగల ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల కళాశాల, ప్రజ్ఞాపూర్‌లోని మైనార్టీ బాలికల గురుకులంలోను పలువురు విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ జ్యోతిర్మయి, శ్రీనివాస్ గౌడ్, కిరణ్‌కుమార్, ఎస్.సుధారాణి తెలిపారు.

తగ్గిన ఉత్తీర్ణత శాతం


పల్లవి


మల్లిక

నంగునూరు(సిద్దిపేట): ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాల్లో నంగునూరు మండలంలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. అక్కేనపల్లి మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరం 82 మందికి గాను 56, ద్వితీయ సంవత్సరం 88 మందికి గాను 62 మంది ఉత్తీర్ణత సాధించగా మొత్తం 71 శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో పల్లవి 942 మార్కులు, ఎంపీసీలో ప్రవళిక 893 మార్కులు, సీఈసీలో శ్రావణి 870 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 62 మందికి గాను 24 మంది, ద్వితీయ సంవత్సరం 55 మందికి గాను 37 మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో సుంచనకోట మల్లిక 947 మార్కులు, రేణుక ఎంపీపీలో 893 మార్కులు సాధించి టాపర్‌లుగా నిలిచారు.

సిద్దిపేటలో..

సిద్దిపేటఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో సిద్దిపేట విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం సీఈసీలో అయేషాభాను 435, సాయి వరుణ్ 438 మార్కులు సాధించారు.

చిన్నకోడూరులో 76 శాతం

చిన్నకోడూరు(సిద్దిపేట): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 74 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 76 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇబ్రహీంనగర్ మోడల్ పాఠశాలలో మొదటి సంవత్సరంలో 53 శాతం, ద్వితీయ సంవత్సరంలో 66 శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ పాఠశాలలో జ్యోతి బైపీసీలో 972 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

గురుకులంలో 97.2 శాతం..


కె.శ్రావ్య(980)


పి.అక్షయ(984)


ఎన్.కావ్య(961)


ఎన్.మేఘన(935)


నందిని(947)

వర్గల్(గజ్వేల్): జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం 145 మంది బాలికలు పరీక్ష రాయగా 141 మంది ఉత్తీర్ణతతో 97.2 శాతం ఫలితాలు నమోదు చేశారు. ఎంపీసీలో కె.శ్రావ్య (980), బైపీసీలో పి.అక్షయ(984), సీఈసీలో ఎన్.కావ్య(961), ఎంఈసీలో ఎన్.మేఘన (935), హెచ్ఈసీలో హెచ్.నందిని(947) మా ర్కులతో టాపర్లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో 137 మంది పరీక్ష రాయగా 124 మంది ఉత్తీర్ణతతో 90.51 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు. ఎంపీసీలో ఎస్.అంజలి(463), బైపీసీలో పి.మనోయజ్ఞ (435), సీఈసీలో డి.స్పందన(483), ఆర్.వైష్ణవి(483),ఎంఈసీలో ఎం.శ్రీవల్లిక(483) మార్కులతో గ్రూప్ టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.

అలాగే వర్గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 61.11 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బైపీసీ నుంచి మంద శైలజ(904), నీల మానస(899), ఎంపీసీ నుంచి ఆర్.భాస్కర్(891) టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

బాలికల గురుకుల కళాశాలలో..

తొగుట(దుబ్బాక): మండలంలోని రాంపురం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియెట్ ఫలితాల్లో 93.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అజ్మత్ బేగం తెలిపారు. 152 మంది పరీక్షలకు హాజరుకాగా 142 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎస్.సౌజన్య 976 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బాల్‌కిషన్ తెలిపారు. 175 మంది పరీక్షలకు హాజరుకాగా 101 మంది ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి రోల్ల సాయిస్నేహిత్ 961 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు.

కొండపాకలో..

కొండపాక(గజ్వేల్): స్థానిక మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90 శాతం, మొదటి సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎర్ర నిఖిత 907, బైపీసీలో సున్నపు అర్చన 959, సీఈసీలో దొడ్డి ఆదిత్య 851, ఎంఈసీలో 851 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో శ్రావ్య 456, బైపీసీలో చౌదర్‌పల్లి అశ్విని 392, సీఈసీలో మన్నె స్పందన 474 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ప్రణీత్‌రెడ్డి 885, షేక్ అబ్జల్ 779 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

ఇంటర్‌లో మెరిసిన మండల విద్యార్థిని

మద్దూరు(హుస్నాబాద్): మండలానికి చెందిన ఉమ్మికుల్ అనే విద్యార్థిని ఎంపీసీలో 968 మార్కులు సాధించింది. స్కూల్ టాపర్‌గా నిలిచిన ఆ విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

గిరి పుత్రుల సత్తా..

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని జిల్లెలగడ్డ గిరిజన గురుకుల ప్రతిభ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభను చూపినట్లు ప్రిన్సిపాల్ రాజు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో జి.సిద్ధార్థ(985), సీహెచ్.అజయ్‌కుమార్(972), ఎ.కోటేశ్(947), జి.జైపాల్ (946), ఎంపీసీలో ఎల్.సత్యం(981), జె.నవీన్(980), జె.విజయ్(967), ఎం.వంశీ (965) మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎం.హరీశ్(466), కె.నాగరాజు(464), బి.వరుణ్‌సందేశ్(463), బైపీసీలో ఎస్.నగేశ్,(437), ఎస్.లక్ష్మణ్(422), కె.రాము(400) మార్కులు సాధించారు. మొత్తం 117 మంది విద్యార్థులకుగాను 110 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.


జి.సిద్ధార్థ(985)


అజయ్‌కుమార్(972)


ఎల్.సత్యం(981)


జె.నవీన్(980)


ఎం.హరీశ్(466)


కె.నాగరాజు(464)


ఎస్.నగేశ్(437)

హుస్నాబాద్‌లో..


శ్రీనిత్య(981)


శ్రీజ(980)


తేజస్విని(491)

హుస్నాబాద్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆశాడపు శ్రీనిత్య 981/1000, సావుల శ్రీజ 980/1000, బైపీసీ విభాగంలో గీకురు మౌనిక 935/1000, గూళ్ళ స్పందన 798/1000 మార్కులు సాధించారు. అలాగే సీఈసీ విభాగంలో అందె అర్చన 946/1000, కాల్వల అఖిల్ 853/1000, హెచ్ఈసీ విభాగంలో ఉప్పులేటి శివాని 850/1000 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 416/470, బైపీసీ విభాగంలో సయ్యద్ రేష్మ 411/440, సీఈసీ విభాగంలో బొమ్మిశెట్టి సౌజన్య 453/500, హెచ్ఈసీ విభాగంలో లకావత్ తేజస్విని 491/500 మార్కులు సాధించారు. అలాగే ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 866/1000, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నిరుమల్ల రాము 467/470, బైపీసీ విభాగంలో పిట్టల అభిరామ్ 430/440 మార్కులు సాధించారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి(దుబ్బాక): ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో టి.ప్రణీత్‌రెడ్డి 963 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. అలాగే ఎస్.అనూష 938, కె.హర్షిణి 928, బైపీసీలో పి.రుతిక 919, బి.వైష్ణవి 906, జె.తేజశ్విని 879, సీఈసీలో ఎ.హారిక 923, ఎం.వేణు 759, డి.కావ్య 743 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.సాయి శృతి 464 మార్కులు సాధించగా వి.నవిత 451, కె.సోమేశ్ 450, బైపీసీలో డి.సోని 425, జి.అనుష్క 409, సీహెచ్.ప్రణయ్ 401, సీఈసీలో జి.అలేఖ్య 411, ఎ.స్ఫూర్తి 397, ఎస్.అంజలి 387 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని అభినందించారు.

మోడల్ విద్యార్థుల ప్రతిభ

జగదేవ్‌పూర్(గజ్వేల్): స్థానిక మోడల్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎంపీసీలో పెర్ల భవ్యశ్రీ(957), బైపీసీలో ప్రవంతి (935), సీఈసీలో మేఘన(922), ఎంఈసీలో వైష్ణవి(877) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కావ్య(404), బైపీసీలో యశ్విత(393), సీఈసీలో వైష్ణవి(440) మార్కులు సాధించి సత్తా చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్లీవరాజ్ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను మంగళవారం సన్మానించారు.


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

జీవఎరువులతో లాభసాటి వ్యవసాయం

ఏఈఓ నాగార్జున


తొగుట(దుబ్బాక): టమోటా పంటను పరిశీలిస్తున్న నాగార్జున

తొగుట(దుబ్బాక): జీవ ఎరువులతో వ్యవసాయం రైతులకు లాభసాటిగా ఉంటుందని ఏఈఓ నాగార్జున సూచించారు. మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి మదిర ఇందిరానగర్ రైతు అనిల్‌రెడ్డి సాగుచేసిన కూరగాయల పంటలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మజీవులతో వ్యవసాయం చేసే పద్ధతులను రైతులకు పరిచయం చేస్తున్నామన్నారు. పంటలకు అవసరమయ్యే 20 రకాల సూక్ష్మజీవుల నమూనాలను రూపొందించామని చెప్పారు. ప్రస్తుతం అనిల్‌రెడ్డి పొలంలో అర ఎకరంలో మిర్చి, టమోటా, వంకాయ పంటలను సూక్ష్మజీవులను వినియోగించి సాగుచేశారని తెలిపారు. ఈ జీవ ఎరువులు గాలిలోని నత్రజని భూమిలో ఉన్న భాస్వరం మరియు పోటాష్, జింక్‌ను కరిగించి మొక్కకు అందిస్తుందన్నారు. సూక్ష్మజీవుల వినియోగం మూలంగా ప్రకృతికి సురక్షితం అలాగే మనుషులకు ఎలాంటి హాని ఉండదని నాగార్జున తెలిపారు.

పంటల పరిశీలన

జగదేవ్‌పూర్(గజ్వేల్): వడగళ్ల వర్షానికి వివిధ గ్రామాల్లో నష్టపోయిన పంటలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి వసంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొత్తం 1,585 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా వేశామన్నారు. 1,295 ఎకరాల్లో వరి, 180 ఎకరాల్లో మొక్కజొన్న, 105 ఎకరాల్లో మామిడి తోటలు, 5 ఎకరాల్లో కూరగాయల పంటలకు నష్టం వాటిల్లిందని వివరించారు. ఆయన వెంట ఏఈఓలు ఖలీల్, సమత, భాను, కవిత, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి ముప్పుకు శాశ్వత పరిష్కారం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి


మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న తిరుపతిరెడ్డి

హుస్నాబాద్: వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షపు నీటి నుంచి ధాన్యాన్ని కాపాడేందుకు శాశ్వత డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. సోమవారం కురిసిన వర్షాలకు ధాన్యమంతా నీటిలో మునిగి రైతులు తీవ్రంగా నష్టపోవడంతో మంగళవారం ఆయన మార్కెట్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వరద నీరు బయటకు వెళ్లే దారి లేక ధాన్యం కొట్టుకుపోయిందన్నారు. వర్షపు నీరు నిలిచిపోకుండా ఉండేలా శాశ్వత డ్రైనేజీ సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందు, ఇన్‌చార్జి మార్కెట్ కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సభ కోసం బీఆర్ఎస్ నేతల కూలిపని

చిన్నకోడూరు(సిద్దిపేట): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల దారి ఖర్చులకు గాను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు స్థానిక రైస్ మిల్లుల్లో కూలి పనులు చేసి రూ.20వేలు విరాళంగా అందరజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ వ్యాపారులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. వరంగల్ సభకు పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మాణిక్యరెడ్డి, శ్రీనివాస్, సొసైటీ చైర్మన్‌లు కనకరాజు, సదానదండం తదతరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే పోరాటం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కార్మికులు సమస్యల పరిష్కారం కోసమే భవననిర్మాణరంగ కార్మిక సంఘం పోరాడుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట్ల పరశురాములు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 25న హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 60 యేళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు ప్రతీ నెలా రూ.5వేల పింఛన్ ఇవ్వాలని తీర్మానం చేయనున్నట్లు తెలిపారు.

స్కూల్ బస్సులను నడిపేటప్పుడు అప్రమత్తం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్‌లు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. పట్టణంలో మంగళవారం ఆయన ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కోరారు.

యూనిఫారం తప్పనిసరి

సిద్దిపేటకమాన్: ప్రైవేటు స్కూల్ బస్సుల డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. శ్రీచైతన్య ప్రైవేటు స్కూల్ బస్సును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు బండి ఫిట్‌నెస్‌ను తనిఖీ చేసుకోవాలని సూచించారు. వాహనానికి చెందిన అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. పలు ప్రాంతాలలో కొద్ది రోజుల క్రితం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎనిమిది మంది పట్టుబడ్డారు. వారిని కోర్టులో హాజరుపర్చగా మంగళవారం విచారణ జరిపిన న్యాయమూర్తి రూ.21,500 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

నేడు మంత్రి పొన్నం రాక

కోహెడ(హుస్నాబాద్): స్థానిక హైస్కూల్ ఆవరణలో బుధవారం నిర్వహిస్తున్న భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుకు మంత్రి పొన్నం హాజరుకానున్నట్లు తహసీల్దార్ సురేఖ తెలిపారు. రైతులు తరలి రావాలని కోరారు.

'ఆరోగ్య లక్ష్మి'తో పౌష్టికాహారం


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక

మిరుదొడ్డి(దుబ్బాక): ఆరోగ్య లక్ష్మి ద్వారా గర్భిణులు, బాలింతలకు అందజేసే ఒక పూట పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక కోరారు. దుబ్బాక ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని అందె అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రామ స్థాయి పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏఎన్ఎం మాధవి, అంగన్‌వాడీ టీచర్లు రమ, జమున, కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని గోనెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారం, పోషక విలువలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు వివరించారు. అంగన్‌వాడీ టీచర్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక: పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ చంద్రకళ మాట్లాడుతూ పోషణ పక్షం చివరిరోజున ప్రతి అంగన్వాడీ స్థాయిలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడీ టీచర్లు దీనమ్మ, శిరీష, సుజాత, రేణుక, విజయలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించినప్పుడే గుర్తింపు


మాట్లాడుతున్న సీఐ సైదా

గజ్వేల్‌రూరల్: మెరుగైన వైద్య సేవలందించినప్పుడే మంచి గుర్తింపు వస్తుందని సీఐ సైదా అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి మంగళవారం నూతన చట్టాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, చెడు వ్యసనాలకు బానిసలై విత్తాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, షీ టీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, వైద్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ సహజం

ఎంఈఓ సత్తయ్య

కొండపాక(గజ్వేల్): ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ సహజమని ఎంఈఓ బచ్చలి సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కుకునూరుపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలిగా పని చేసిన ఇందిర ఉద్యోగ విరమణ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 యేళ్లపాటు సేవలందించిన ఇందిర ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా ఎదిగేలా చేశారన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రాంచంద్రం, శంకర్, రాణి, సత్యకృష్ణ, నాయకులు మల్లం ఐలయ్య, కోల ఉపేందర్, సంపత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బడిలో ఉండేలా చూడాలి..

బడీడు పిల్లలు ప్రభుత్వ బడిలోనే ఉండేలా చూసుకోవాలని ఎంఈఓ సత్తయ్య సూచించారు. కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బడిబాట కార్యక్రమ నిర్వహణ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు అందరం కృషి చేద్దామన్నారు. హెచ్ఎం రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి, అనిల్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.